జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## స్టేట్ రౌండప్
STATE ROUNDUP

మంగళవారం 16, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10

# జిల్లాలో మూడవ దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

### - జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా



పరిగి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి): జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, దోమ, చెన్గోముల్ అలాగే చౌడాపూర్ మండలాల పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవ దశ పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమై న బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలో మొత్తం 145 పోలింగ్ లొకేషన్లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు, వివరాలు 8లో..




# ఇక పంచాయితీ సమరం

### - మొదలైన ప్రలోభాల ఎర..!

మహేశ్వరం, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి) స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ దశ పోలింగ్ జరగనున్న మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం కదుకూరు మండలాలలో సోమవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. సర్పంచులుగా వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మర ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ దశ పోలింగ్ జరగనున్న మహేశ్వరం నియోజకవర్గంలో సోమవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెలేపారు. సర్పంచులుగా, వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా వివరాలు2లో..

# సంకెపల్లి లో సత్తా చాటిన అన్నా చెల్లెలు





శంకర్ పల్లి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) శంకర్పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన తోకల గోవర్ధన్, తోకల సబిత అనే ఇద్దరు అన్నా చెల్లెలు 7,8 వార్డు సభ్యులు గా పోటీ చేసి గెలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి ఇద్దరిని గెలిపించినందుకు గ్రామంలోని మా వార్డుల్లో ఎవ్వరికీ సమస్యలు లేకుండా అందరితో కలిసి ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని సమస్య లేని వార్డులుగా చూస్తామని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని గెలిపించడం వివరాలు2లో..



# గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయండి

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### - ఎమ్మెల్యేను కలిసిన బస్తేపూర్ సర్పంచ్ అభ్యర్థి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

**చేవెళ్ల డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లు పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం బస్తే పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు రాజు, గెలుపొందిన ఉపసర్పంచ్ నామ అమర్నాథ్, వార్డు సభ్యులు రావుల శ్రీశైలం మాదిగ రాకేష్ ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా గెలుపొందిన ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

### హయత్ నగర్ రోడ్డు ప్రమాదంలో

# యువతి దుర్మరణం



అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి) రోడ్డు ప్రమాదంలో ఓ యువతి దుర్మరణం చెందగా మరో వ్యక్తి గాయాల పాలైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ వినాయక నగర్ కాలనీలో యంసాని పాండు(50)అనే వ్యక్తి నివసిస్తున్నాడు. ఆయన కూతురు ఐశ్వర్య(19)మహబూబ్ నగర్ లో ఎంబీబీఎస్ సెకండియర్ చదువుతోంది. ఈ క్రమంలో 7లో..

## సంకెపల్లి లో సత్తా చాటిన అన్నా చెల్లెలు





**శంకర్ పల్లి డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)**
శంకర్పల్లి మండల పరిధిలోని సంకేపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన తోకల గోవర్ధన్, తోకల సబిత అనే ఇద్దరు అన్నా చెల్లెలు 7,8 వార్డు సభ్యులు గా పోటీ చేసి గెలిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మీద నమ్మకం ఉంచి ఇద్దరిని గెలిపించినందుకు గ్రామంలోని మా వార్డుల్లో ఎవ్వరికీ సమస్యలు లేకుండా అందరితో కలిసి ఉంటూ ప్రతి ఒక్కరి సమస్యలను తెలుసుకొని సమస్య లేని వార్డులుగా చూస్తామని ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరిని గెలిపించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. వారి కుటుంబ సభ్యులు, గ్రామ ప్రజలు శ్రేయోభిలాషులు ఆనందం వ్యక్తం చేసారు. .

## “ఎం వై జి సేవాసమితి ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు ఎం వై జి సేవాసమితి ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించినారు హైదరాబాద్ వ్యవసాయ కమిటీ డైరెక్టర్ నేలపాటి రామారావు ఎం వై జి సేవా సమితి అధ్యక్షులు కుంచ సాయి కిరణ్ గౌడ్ మాట్లాడుతూ మదన్న పుట్టినరోజు సందర్భంగా వృద్ధాశ్రమంలో పాలు పండ్లు దుప్పట్లు మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేసినారు ఈ కార్యక్రమానికి మార్కెట్ డైరెక్టర్ నేలపాటి రామారావు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు స్వర్ణ మాధవి అంతటి శ్రీనివాస్ గౌడ్, నరసింహారెడ్డి రాంప్రసాద్ కృష్ణారెడ్డి రామ్ రెడ్డి వీరప్ప ఫౌండేషన్ అధిపతి శంకర్ గౌడ్ మరియు భూషణ్ రత్నాకర్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## అంబరానంటిన మినీ క్రిస్మస్ వేడుకలు




**బోయిన్ పల్లి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** కంటోన్మెంట్ రెండో వార్డు పరిధిలోని రసూల్‌పుర ఏవెన్ ప్యాలెస్‌లో సీనియర్ కాంగ్రెస్ నేత శ్యాంసన్ రాజు ఆధ్వర్యంలో రసూల్‌పుర క్రైస్తవ కుటుంబ ఐక్య ఆరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ మాట్లాడుతూ కరుణ, ప్రేమ, సేవకు నిదర్శనం ఏసుక్రీస్తు అని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరూ అనుసరించదగినదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రైస్తవుల అభివృద్ధికి కట్టుబడి ఉందని, క్రైస్తవ సోదరుల సమస్యల పరిష్కారానికి తాను సైతం నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రసూల్‌పుర ప్రాంతంలోని వివిధ చర్చిలకు చెందిన పాస్టర్లు, క్రైస్తవ సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. క్రైస్తవ ఐక్య ఆరాధన ఉత్సవాల్లో భాగంగా ఏసు కీర్తనలు, భక్తి గీతాలు ఆలపించగా, అవి హాజరైన వారిని విశేషంగా ఆకట్టుకున్నాయి. పలువురు పాస్టర్లు తమ అనుభవాలను, సందేశాలను ఈ సందర్భంగా పంచుకున్నారు. ఈ వేడుకలకు మహిళలు, చిన్నారులు భారీగా హాజరై క్రిస్మస్ సందడిని మరింత పెంచారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ఎలీషా, బిషప్ నెహెమ్యా, ప్రవీణ్ కుమార్, యేసు రత్నం, నాగేశ్వర, చిన్న, గాంధీ, శాంతిరత్నం, జయ ఎలీషా, కళావతి నమయ, ఎఫ్సీబా ప్రవీణ్, ఏలియా ఏసు రత్నం, స్వర్ణలత, రిచార్డ్, వరుణ్, శీను తదితరులు పాల్గొన్నారు.

## వార్డుల పునర్విభజన ప్రజలకు మేలు చేసేలా ఉండాలని కోరుతూ మేయర్‌కు వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీగణేష్

**బోయిన్ పల్లి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** హైదరాబాద్ మహా నగర పాలక సంస్థ జిహెచ్ఎంసి పరిధిలో చేపట్టిన వార్డుల పునర్విభజన ప్రక్రియ ప్రజలకు మేలు చేసే విధంగా, హేతుబద్ధంగా ఉండాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం స్పష్టం చేశారు. ఈ మేరకు నగరంలోని సహచర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేటర్లతో కలిసి మేయర్ గద్వాల్ విజయలక్ష్మిని ఆమె కార్యాలయంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ కలిశారు. జిహెచ్ఎంసి వార్డుల పునర్విభజన నియోజకవర్గాల ప్రజలకు పరిపాలన పరంగా ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేలా చేపట్టాలని మేయర్‌కు వినతిపత్రం అందజేశారు. వార్డుల సరిహద్దుల నిర్ణయంలో జనాభా, భౌగోళిక సౌలభ్యం, ప్రజల అవసరాలను పరిగణనలోకి తీసుకోవాలని, పరిపాలనా సౌలభ్యం దెబ్బతినకుండా పునర్విభజన జరగాలని వారు కోరారు. దీనిపై స్పందించిన మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఈ అంశాన్ని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి, అందరి సమన్వయంతో సమస్యను పరిష్కరించి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా వార్డుల పునర్విభజన చేపడతామని తెలిపారు.




# మహేశ్వరం కందుకూరులో ప్రచారానికి తెర..




## - మొదలైన ప్రలోభాల ఎర..!

**మహేశ్వరం,డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి)** స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ దశ పోలింగ్ జరగనున్న మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం కదుకూరు మండలాలలో సోమవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెర లేపారు. సర్పంచులుగా వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మర ప్రచారం నిర్వహించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడవ దశ పోలింగ్ జరగనున్న మహేశ్వరం నియోజకవర్గంలో సోమవారంతో ప్రచారానికి తెర పడగా.. ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు అభ్యర్థులు ప్రలోభాలకు తెలేపారు. సర్పంచులుగా, వార్డు సభ్యులుగా వివిధ రాజకీయ పక్షాల మద్దతు బరిలో నిలిచిన అభ్యర్థులు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముమ్మర ప్రచారం నిర్వహించారు. ఓట్లు రాబట్టుకునేందుకు పలు రకాల హామీలు ఇస్తూ, బరువు తెచ్చుకున్న ప్రేమతో అన్న, అక్క,చెల్లి, తమ్మి,బాబాయ్, మామయ్య అంటూ వరుసలు కలుపుతూ ఎదురైన ప్రతిసారి వంగి వంగి దండాలు పెడుతూ ఓట్లను అభ్యర్థించిన అభ్యర్థులు చివరి అంకంగా రకరకాల వస్తువులు నగదు ఇస్తూ ప్రలోభాలకు తెర లేపుతున్నట్లు సమాచారం. ఇప్పటికే గత నాలుగు రోజులుగా ఇంటింటికి నిత్యం మద్యం, మహిళల కోసం కూల్డ్రింక్స్ బాటిల్లు పంపిణీ చేస్తూ వస్తున్న అభ్యర్థులు,గట్టి పోటీ ఉన్న మేజర్ గ్రామ పంచాయతీలలో ఓటుకు 5000 నుండి 10,000వేల రూపాయలు ఇచ్చేందుకు అభ్యర్థులు వెనుకాడటం లేదు. మరికొన్నిచోట్ల చీరలు,రైస్ కుక్కర్లు, ఇతర గృహోపకరణాలు బహుమతులుగా అందజేస్తు ఓటర్లను ప్రసన్నం చేసుకుంటున్నారు. ఇతర ప్రాంతాలలో ఉన్న ఓటర్లకు నగదు కానుకలతో పాటు రానుపోను రవాణా ఖర్చులు అందజేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గంలో ప్రధానంగా బీజేపీ కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీల మధ్య హోరా హోరీగా పోటీ నడుస్తుండగా రెండు పార్టీలు ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నాయి. ప్రభుత్వం చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ అధికార పార్టీ నాయకులు ప్రచారంలో దూసుకెళ్తుండగా, గత పది ఏళ్లలో తాము రాష్ట్రాన్ని ఎంతో అభివృద్ధి చేశామని బిఆర్ఎస్ కాంగ్రెస్ టిఆర్ఎస్ ఏం అభివృద్ధి చేశారో చెప్పాలని బీజేపీ నాయకులు ప్రచారం చేసుకుంటున్నారు. ఈనెల 17 తో ఓటర్లు అభ్యర్థుల భవితవ్యాన్ని తేల్చనున్నారు.

# గ్రామాభివృద్దే లక్ష్యంగా పని చేయండి

## - చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య
## - ఎమ్మెల్యేను కలిసిన బస్తేపూర్ సర్పంచ్ అభ్యర్థి, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు

**చేవెళ్ల డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):** గ్రామాభివృద్ధి లక్ష్యంగా నూతనంగా ఎన్నికైన సర్పంచులు ఉప సర్పంచ్లు పనిచేయాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. సోమవారం చేవెళ్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో చేవెళ్ల మండలం బస్తే పూర్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి దండు రాజు, గెలుపొందిన ఉపసర్పంచ్ నామ అమర్నాథ్, వార్డు సభ్యులు రావుల శ్రీశైలం మాదిగ రాకేష్ ఎమ్మెల్యే ను మర్యాద పూర్వకంగా కలిశారు. నూతనంగా గెలుపొందిన ఉప సర్పంచ్ వార్డు సభ్యులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామంలో మంచి సుపరిపాలన అందించాలన్నారు. గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని తన వంతు తోడ్పాటు అందిస్తానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజలందరికీ తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రావుల మల్లేష్ కొంపల్లి వెంకట్ రెడ్డి, దండు రామకృష్ణ, దండు సుధాకర్,



రావుల చిన్న మల్లేష్, దండు మల్లేష్, కొత్త కురువ నర్సింలు, దండు గోపాల్ కొత్త కురువ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని ఇన్‌కాయిస్‌ను సందర్శించిన యునెస్కోలో భారత రాయబారి




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌లోని భారత జాతీయ మహా సముద్ర సమాచార కేంద్రం (ఇన్‌కాయిన్)ను యునెస్కోకు ప్యారిస్‌లో భారత రాయబారిగా,శాశ్వత ప్రతినిధిగా వ్యవహరిస్తున్న విశాల్ వీ శర్మ ఈ రోజు సందర్శించారు. ఇది భారత ప్రభుత్వ భూ విజ్ఞాన మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పనిచేసే స్వతంత్ర ప్రతిపత్తి కలిగిన సంస్థ. ఈ పర్యటనలో భాగంగా సినాప్స్ ల్యాబ్ (సినర్జిస్టిక్ ఓషియ న్ అబ్జర్వేషన్ అండ్ ప్రిడిక్షన్ సిస్టమ్)ను ఆయన పరిశీలించారు. హిందూ మహాసముద్రం, పసిఫిక్ ద్వీప ప్రాంత దేశాలకు ముందస్తు సునామీ హెచ్చరికలను, సముద్రంలో వాతావరణ అంచనాలను ఈ కేంద్రం అందిస్తుంది. ఇన్‌కాయిస్ అధికారులతో రాయబారి సమావేశమయ్యారు. మహాసముద్ర పరిశీలన,అంచనాలు, విపత్తు ముప్పు నివారణకు సంబంధించి విస్తరిస్తున్న సంస్థ పరిధి, చేపడుతున్న కీలక కార్యకలాపాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. భారత్‌లో ముందస్తు సునామీ హెచ్చరికలు, సన్నద్ధతకు సంబంధించిన జాతీయ నోడల్ ఏజెన్సీగా ఇన్‌కాయిస్ పనిచేస్తుంది. అలాగే ప్రాంతీయ సునామీ సేవా కేంద్రంగా,యునెస్కో అంతర ప్రభుత్వ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐవోసీ)కు అంతర్జాతీయ శిక్షణ కేంద్రంగా పని చేస్తోంది. 1960లో ఏర్పాటైన ఈ ఐవోసీ.. సముద్ర విజ్ఞాన శాస్త్రంపై నిర్దేశిత ఆదేశాన్ని కలిగి ఉన్న ఏకైక యూఎన్ సంస్థ. ఇది సముద్ర విజ్ఞాన శాస్త్రంలో అంతర్జాతీయ సహకారాన్ని పెంపొందిస్తుంది. ప్రజల జీవితాలను, జీవనోపాధిని,సముద్ర పర్యావరణ వ్యవస్థను సంరక్షించే విధంగా సముద్ర శాస్త్రాన్ని సేవా రూపంలోకి మారుస్తుంది. యునెస్కోలో ఐవోసీ అధిపతి,నార్వే విదేశాంగ శాఖ మాజీ మంత్రి విదర్ హెల్గేసన్ గత నెలలో ఇన్‌కాయిస్‌కు చేపట్టిన పర్యటనను సమన్వయం చేయడంలో రాయబారి శర్మ కీలకపాత్ర పోషించారు. ఇది అంతర్జాతీయ మహాసముద్ర శాస్త్ర రంగంలో పెరుగుతున్న భారత్ భాగస్వామ్యాన్ని, నాయకత్వాన్ని ప్రతిబింబిస్తుంది. ప్రస్తుతం ఐవోసీ–ఐఎన్‌డీఐవో ప్రాంతానికి ఉపాధ్యక్ష స్థానంలో భారత్ ఉంది. మహాసముద్ర పరిశీలన సామర్థ్యాలను మెరుగు పరచు కొనేందుకు ఐవోసీ–ఐఎన్‌డీఐవో ప్రాంతాలకు ప్రత్యేకంగా ఉపగ్రహం అనే భావనకు రాయబారి శర్మ మద్దతు తెలిపారు. అలాగే సముద్ర విజ్ఞాన శాస్త్ర రంగంలో మరింత మంది యువ నిపుణులను తయారు చేయాల్సిన అవసరాన్ని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఇన్‌కాయిస్ డైరెక్టర్ డాక్టర్ బాలకృష్ణన్ నాయర్,ఐవోసీ–ఐవోటీఎంఎంఎస్ అధ్యక్షుడు డాక్టర్ పట్టాభి రామారావు,గ్రూపు డైరెక్టర్ డాక్టర్ సుధీర్ జోసెఫ్‌తో సహా ఇన్కాయిస్ ఉన్నతాధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# అస్తవ్యస్తంగా డివిజన్ల ఏర్పాటు మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి

**- రీకార్డులలో లేని మురికి కాలువలను హద్దులుగా చూపించారు..**

**- సుప్రీం కోర్టు కేసులో ఉన్న ప్రభుత్వ భూమిలో రోడ్ లేకున్నా రోడ్ ఉన్నట్టు హద్దులు చూపించారు...**







**సిరి లింగంపల్లి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అడ్డదిడ్డంగా డివిజన్లు ఏర్పాటు చేశారని బొబ్బ నవత రడ్డి మండిపడ్డారు. కాలనీలను రెండుగా చీల్చి హద్దులుగా నిర్ణయించారు. బస్తీలన్నీ ఒక డివిజన్ గా,కాలనీ లన్నీ ఒక డివిజన్ గా విడదీశారు. ఒక డివిజన్ కు తక్కువ జనాభా,ఒక డివిజన్ కు ఎక్కువ జనాభా చూపించారు. అధికార పార్టీ ప్రజా ప్రతినిధులకు అధికారులు సహకరిస్తున్నారు అని ఆమె అన్నారు. అభ్యంతరం తెలపడానికి కనీసం మాప్ లను కూడా ఇవ్వడం లేదు. ఈ సందర్భంగా మాజీ కార్పొరేటర్ బొబ్బ నవత రెడ్డి మాట్లాడుతూ... అస్తవ్యస్థంగా,ప్రజల కు వ్యతిరేకంగా,అధికార పార్టీ ప్రజాప్రతినిధులకు అనుకూలంగా అధికారులు మరియు ప్రభుత్వ తీరును నిరసిస్తూ,డివిజన్ల ఏర్పాటును తీవ్రంగా కండిస్తూ బి.ఆర్.ఎస్ పార్టీ తరపున శేరిలింగంపల్లి స్థానిక నాయకులతో కలిసి జిహెచ్ఎంసి కమిషనర్ కర్ణన్ కి చందనగర్ సర్కిల్ 21 డిప్యూటీ కమిషనర్ శేషి రేఖ రెడ్డి ని కలిసి డివిజన్ల ఏర్పాటుకు అభ్యతరం వ్యక్తం చేస్తూ లిఖితపూర్వకంగా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో మల్ల రెడ్డి,రోజా, అల్లావుద్దీన్,గౌస్,అనంత రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నేను చేసిన అభివృద్ధి చూసి మరోసారి అవకాశం కల్పించండి

**-సిరిగిరి పురం గ్రామంలో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని మౌలిక వసతులు కల్పిస్తా**

**-ఇండ్లు లేని పేద ప్రజలకు ప్లాట్లు ఇప్పించే బాధ్యత నాది**

**-సిరిగిరి పురం గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీ తీర్చి దిద్దుతా**

**-సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా కాసుల శ్రీలత సురేష్**




**మహేశ్వరం డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి)** నేను చేసిన అభివృద్ధి చూసి మరోసారి అవకాశం కల్పించాలని గ్రామ ప్రజలను సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ బిజెపి పార్టీ బలపరిచిన అభ్యర్థిగా కాసుల శ్రీలత సురేష్ అన్నారు. స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం సిరిగిరి పురం గ్రామంలో కాసుల శ్రీలత సురేష్ ప్రచారాన్ని ముమ్మరం చేశారు. గతంలో నేను సర్పంచిగా ఉన్నప్పుడు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని మరొకసారి అవకాశం సర్పంచ్ గా గెలిపిస్తే ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చి తీర్చిదిద్దుతానని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం జరిగిందని పెండింగ్ సమస్యలు ఉంటే గెలిచిన తర్వాత అభివృద్ధి చేసి చూపిస్తానని కాసుల శ్రీలత సురేష్ అన్నారు. చేసిన అభివృద్ధి కార్యక్రమాలు హనుమాన్ దేవాలయం,పోచమ్మ దేవాలయం,ఈదమ్మ దేవాలయం, సన్నిధానం,రైతు వేదిక,బస్ షెల్టర్, అంగన్ వాడి కేంద్రం,వైకుంట ధామంరైతు వేదిక,సిసి రోడ్లు అభివృద్ధి చేయడం జరిగిందని ఇంకా పెండింగ్లో ఉన్న అభివృద్ధి కార్యక్రమాలు గెలిచిన వెంటనే చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా కష్టం రాకుండా ప్రజలకు అండగా ఉంటానని అన్నారు. గ్రామ ప్రజలు కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కాసుల శ్రీలత సురేష్ కోరారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వార్డుల పునర్విభజన ముసాయిదాపై తుర్కయంజాల్ మున్సిపల్ యూనిట్ తీవ్ర అభ్యంతరం

## తుర్కయంజల్ మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు ఏ. నరసింహారెడ్డి ఆధ్వర్యంలో కమిషనర్ కు లేఖ




**అబ్దుల్లా పూర్ మెట్టు డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** తుర్కయంజాల్ మున్సిపాలిటీని జిహెచ్ఎంసిలో విలీనం చేసేందుకు సంబంధించిన వార్డుల పునర్విభజన ముసాయిదపై భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ మున్సిపల్ యూనిట్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. మున్సిపాలిటీ పరిధిలోని పౌరుల తరఫున బిజెపి యూనిట్ సోమవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఎలిమినేటి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో జిహెచ్ఎంసి కమిషనర్ కు లేఖను అందించడం జరిగింది. పాత జనాభా లెక్కల ఆధారంగా కాకుండా కొత్త అపార్ట్మెంట్లు మరియు కాలనీలలో పెరిగిన ప్రస్తుత క్రియ శీల జనాభా ప్రకారం కనీసం నాలుగు వార్డులను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. అంతేకాకుండా కోహెడ పేరుతో డివిజన్ ఏర్పాటు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. తుర్కయంజాల్ ప్రాంతానికి తక్కువ వార్డులను కేటాయించాలని ప్రస్తుత ప్రాతిపదికన ఏకపక్షంగా పక్షపాతంగా ఉందని జిహెచ్ఎంసి అధికారులు స్పందించి నాలుగు ప్రత్యేక వార్డులుగా విభజించాలని వారు డిమాండ్ చేశారు.

# పేరు గురుస్వామి గ్యారాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ పరిధిలోని కుంట్లూరు నుండి గౌరెల్లి వెళ్లే రోడ్డులో జిఎస్ ఎస్టేట్స్ లో శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. పేరుగురు స్వామి,పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ తాజా మాజీ కౌన్సిలర్ గ్యారాల శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమానికి ప్రముఖ రాజకీయ నాయకులు,పరిసర ప్రాంతాల అయ్యప్ప స్వామి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం మహా పడిపూజ కార్యక్రమానికి విచ్చేసిన భక్తుల కోసం తీర్థ ప్రసాదాల వితరణ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పేరు గురుస్వామి గ్యారాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఒక పవిత్ర దైవకార్యాన్ని ఇక్కడ నిర్వహించడం ఆత్మ సంతృప్తినిచ్చిందన్నారు. మహా పడిపూజ కార్యక్రమానికి భక్తులు భారీ సంఖ్యలో విచ్చేసి అయ్యప్ప స్వామి కృపకు పాపులయ్యారన్నారు.

# సరికొత్త హెక్టర్‌ను ఆవిష్కరించిన ఎంజీ మోటార్




**హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** జెఎస్డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా సరికొత్త ఎంజి హెక్టర్‌ను బోయిన్‌పల్లి ఉన్న ఆటోమోటివ్ ఎంజి షోరూమ్‌లో నటుడు నిఖిల్ సిద్ధార్థ, జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా సీనియర్ అధికారులు, ఐటీ హెడ్ సుధీర్ కటారియా, ఏఎస్ఎం అభినయ్ అకుల, ఆటోమోటివ్ ఎంజీ సీఈఓ నీరజ్ గుర్రం లతో కలసి ప్రారంభించినట్లు ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇది బోల్డ్ డిజైన్, సాటిలేని సౌకర్యం, మార్గదర్శక సాంకేతికత, డైనమిక్ డ్రైవింగ్‌లో ఒక ముఖ్యమైన ముందడుగును సూచిస్తుందని అన్నారు. సెలాడాన్ బ్లూ, పెర్ల్ వైట్ రెండు కొత్త రంగులతో పాటు ఇంటీరియర్‌లు 5–సీట్ల ట్రిమ్‌లో డ్యూయల్ టోన్ ఐస్ గ్రే థీమ్‌ను కలిగి ఉన్నాయన్నారు. 6, 7 సీట్ల ట్రిమ్‌లకు డ్యూయల్ టోన్ అర్బన్ టాన్‌ను కలిగి ఉన్నాయన్నారు. రూ. 11.99 లక్షల(ఎక్స్–షోరూమ్) ప్రారంభ ధర వద్ద వస్తుందన్నారు.

## నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడతాయి

### ఏసిపి నరేష్ రెడ్డి, సీఐ నరసింహారాజు, కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** నేరాలను నియంత్రించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని బాలానగర్ ఏసిపి నరేష్ రెడ్డి, సిఐ నరసింహారాజు, బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం, బాలానగర్ డివిజన్ పరిధిలోని గీత నగర్ కాలనీ లో నూతనంగా సిసి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, బాలానగర్ జోన్ ఏసీపీ పి. నరేష్ రెడ్డి, బాలానగర్ సీఐ టి. నరసింహ రాజు విచ్చేసి సి సి కెమెరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గీత నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఉపేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జి కాళిదాస్, సభ్యులు వై. శ్రీనివాస్ రెడ్డి,, ఆంజనేయ రెడ్డి, సత్యం, శ్రీనివాస్ రెడ్డి, కె. దుర్గా రావు, త్రికోకొటేశ్వర్ రావు, అవినాష్, బాలరాజు, చంద్రమౌళి స్థానికులు పాల్గొన్నారు.

## గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి మెట్రో స్టేషన్ పిల్లర్ నెంబర్ 810 వద్ద గుర్తు తెలియని వ్యక్తి ఫీడ్స్ వచ్చి పడిపోయి ఉన్నాడని డిసెంబర్ 13వ తేదీన సాయంత్రం 6 గంటలకు 100 డయల్ కు ఫోన్ చేశారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు అక్కడికి వెళ్ళి చూడగా గుర్తు తెలియని వ్యక్తి అపస్మారక స్థితిలో పడి ఉన్నాడు. చుట్టూ పక్కల వారి సహాయం తో 108 అంబులెన్స్ ద్వారా పోలీసులు గాంధీ ఆసుపత్రికి తరలించారు. గాంధీ లో చికిత్స పొందుతూ 14వ తేదీ ఉదయం 10.29 గంటలకు చనిపోయి నట్లు పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇచ్చారు. గుర్తుతెలియని వ్యక్తి ఎడమ చేతికి పచ్చ బొట్టు, కుడి చేతికి కడియం ధరించి ఉన్నాడని, సుమారు 35 నుంచి 40 సంవత్సరాల వయస్సు కలిగి నలుపు రంగులో ఉంటాడని, తెలిసిన వాళ్ళు పోలీస్ స్టేషన్ కు సమాచారం అందించాలని పోలీసులు తెలిపారు.

## గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తుంది

### -93 బ్లాక్ అధ్యక్షుడు జయకుమార్ గుప్త



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** గ్యార్వి షరీఫ్ సామరస్యానికి, సద్భావనకు ప్రతీకగా నిలుస్తోందని కొల్లూరు 02, 93 బ్లాక్ అధ్యక్షుడు ఎల్లకొండ జయకుమార్ గుప్త తెలిపారు. బ్లాక్ లోని 901 నివాసి, సీనియర్ నాయకుడు, బ్లాక్ సభ్యుడు ఫిరోజ్ కుటుంబ సభ్యులు నిర్వహించిన గ్యార్వి షరీఫ్ వేడుకకు జయకుమార్ హాజరై ప్రార్థనలు చేసి ఫిరోజ్ దంపతులను శాలువతో సత్కరించారు. అన్ని మతాల ప్రజలు ఐక్యతతో కలిసి పండుగలను జరుపుకోవడం మన భారతీయ సంస్కృతికి గర్వకారణమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ సభ్యులు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా

- నేను చేసిన అభివృద్ధి చూసి
- ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి
- మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే పెండింగ్లో ఉన్న సమస్యలని పరిష్కారం చేస్తా
- గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లని హరినాథ్ గౌడ్





**మహేశ్వరం డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి)** గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్గని హరినాథ్ గౌడ్ అన్నారు. స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గొల్లూరు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో గత సర్పంచ్ గా ఉన్నప్పుడు అధిక నిధులు తీసుకొచ్చు గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని మరోసారి గెలిపిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని హరినాథ్ గౌడ్ అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మరోసారి గెలిపిస్తే గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, ఇతర సమస్యలు ఏమి ఉన్న ప్రజల సహకారంతో అభివృద్ధి వేసి చూపిస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా రావాల్సినవి చాలా ఉన్నాయి వాటిని నిరుపేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వాటర్ ఇతర సమస్యలు ఏవి ఉన్న గెలిచిన వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని మరొకసారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హరినాథ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం

- క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యం
- ఆపరేషన్ సిందూర్, వార్ 2, ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష స్పందన లభించింది





**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** వివి నగర్లోని గీతాంజలి ఒలింపియాడ్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవాన్ని అత్యంత ఘనంగా, ఉత్సాహభరితంగా సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల యాజమాన్యం, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో హాజరై వేడుకలను మరింత స్మరణీయంగా మార్చారు. విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకలో ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా "ఆపరేషన్ సిందూర్", "కలియుగం", "వార్%-%2, "తల్లిదండ్రుల విలువలు" అనే ఇతివృత్తాలపై నిర్వహించిన థీమ్ ఆధారిత ప్రదర్శనలు ప్రేక్షకుల నుంచి విశేష ప్రశంసలు అందుకున్నాయి. ఆపరేషన్ సిందూర్" ప్రదర్శనలో దేశభక్తి, సైనికుల త్యాగం, జాతీయ భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులు హృద్యంగా ఆవిష్కరించారు. కలియుగం, ఇతివృత్తం ద్వారా నేటి సమాజంలో మారుతున్న విలువలు, మంచిచెడుల మధ్య సాగుతున్న పోరాటాన్ని స్పష్టంగా చూపించారు. "వార్%-%2" ద్వారా యుద్ధాల వల్ల కలిగే విధ్వంసం, నష్టాలు, శాంతి అవసరాన్ని బలంగా ప్రతిపాదించారు. తల్లిదండ్రుల ఇతివృత్తం ఆధారంగా చేసిన ప్రదర్శనలో తల్లిదండ్రుల ప్రేమ, త్యాగం, పిల్లల జీవితాలను తీర్చిదిద్దడంలో వారి కీలక పాత్రను విద్యార్థులు చక్కగా ప్రదర్శించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఖురాతుల్ అయెన్ సయ్యదా మాట్లాడుతూ విద్యలో ఉత్తమతతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ, సామాజిక బాధ్యతను విద్యార్థుల్లో పెంపొందించడమే పాఠశాల లక్ష్యమని తెలిపారు. గీతాంజలి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ పి. శ్రీనివాసరావు మాట్లాడుతూ ఇలాంటి వార్షికోత్సవాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడమే కాకుండా, తల్లిదండ్రులకు తమ పిల్లల విద్యా ప్రయాణాన్ని సమీక్షించుకునే మంచి వేదికగా నిలుస్తాయి అని అన్నారు. వేదికపై తమ పిల్లలు ప్రదర్శించిన ప్రతిభ, ఆత్మవిశ్వాసాన్ని చూసి తల్లిదండ్రులు ఆనందం, గర్వాన్ని వ్యక్తం చేశారు. ఈ వార్షికోత్సవం గీతాంజలి ఒలింపియాడ్ పాఠశాల అందిస్తున్న సమగ్ర విద్యకు నిదర్శనంగా నిలిచింది. ముఖ్య అతిథులుగా విచ్చేసిన డి. ఎస్. పి. కె. శ్రీనివాసరావు, దిల్ రమేష్ వారి ఉపన్యాసం తో విద్యార్థులను వారి తల్లిదండ్రులను మరింత ప్రోత్సహించి అభినందించారు.

# వార్డుల పునర్విభజనపై జోనల్ కమిషనర్కు వినతి పత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు

### -సమస్యలను పరిష్కరించాలని కోరిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు బండి రమేష్, పీసీసీ సభ్యులు, డా. సత్యం శ్రీరంగం

**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** జీహెచ్ఎంసీ పునర్విభజనలో కొన్ని డివిజన్లకు సంబంధించి ఇబ్బందులు ఉన్నాయని, వాటిని పరిష్కరించాలని కోరుతూ కూకట్పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్కు కాంగ్రెస్ నేతలు వినతి పత్రం అందించారు. ఈ విషయంపై సానుకూలంగా స్పందించిన జోనల్ కమిషనర్ సమస్య పరిష్కారమయ్యేందుకు పై అధికారుల దృష్టికి తీసుకువెళతానన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఉపాధ్యక్షుడు, నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, కాంటెస్టెడ్ కార్పొరేటర్ గోపిశెట్టి రాఘవేందర్, ఏ బ్లాక్ అధ్యక్షుడు పి. నాగిరెడ్డి, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, లక్ష్మయ్య, తూము సంతోష్, గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, ఎండీ హుస్సేన్, డివిజన్ అధ్యక్ష్యులు తమ్మినేని ప్రవీణ్ కుమార్, సతీష్ గౌడ్, కుక్కల రమేష్, రాము, ఫణింద్ర కుమార్, చిటుకోరి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# పరిసరాలను ప్రతి ఒక్కరు పరిశుభ్రంగా ఉంచుకోవాలి

**- చెత్తను రోడ్లమీద వేయకుండా చెత్త సేకరించే ఆటో రిక్షాలలో వేయాలి**

**- స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో పాల్గొని పరిసరాల పరిశుభ్రత పై ర్యాలీ నిర్వహించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్**




**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటే రోగాల బారిన పడకుండా ఉంటామని ఆల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ అన్నారు.స్వచ్ఛ సర్వేక్షణ కార్యక్రమంలో భాగంగా శేరిలింగంపల్లి నియోజక వర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని వెంకటపాపయ్య నగర్ లో పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలలో అవగాహన కోసం డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ జిహెచ్ఎంసి సిబ్బందితో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ చెత్తను రోడ్ల మీద వేయడం వల్ల మీరు మీ పిల్లలు రోగాల బారిన పడే అవకాశం ఉంది కాబట్టి మీరందరు మీ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని, తడిచెత్త, పొడిచెత్తను వేరువేరుగా బస్తీకి వచ్చి చెత్త సేకరించే ఆటోలలో మాత్రమే వేయాలని, చెత్తను నాలాలలో గాని, రోడ్లమీద గాని, చెరువులలో గాని వేయవొద్దని ప్రజలను కోరారు. జిహెచ్ఎంసి సిబ్బంది, కాలనీ అసోసియేషన్ సభ్యులు కలిసికట్టుగా పనిచేసి చెత్తను రోడ్లమీద వేయకుండా ప్రజలలో అవగాహన తీసుకురావాలని అన్నారు. అలాగే మీ ఇంటికి వచ్చి సేవలందించే పారిశుధ్య, ఎంటమాలజి, వైద్య శాఖలకు సంబంధించిన సిబ్బందికి ప్రజలందరూ సహకరించి వారి సూచనలు పాటిస్తూ రోగాలకు దూరంగా ఉండాలని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు జూపల్లి జనార్ధన్ రావు, నాగేశ్వరావు, దేవేందర్ రావు, జీవన్ రెడ్డి, జంగారెడ్డి, మహీందర్ రావు, ఎల్లయ్య, బాలాజీ, వెంకటరెడ్డి, రమేష్ సేటు, అశోక్ రావు, జిహెచ్ఎంసి శానిటేషన్ సూపర్వైజర్ మనోహర్ రెడ్డి, ఎస్.ఆర్.పి నాగేశ్వర నాయక్, ఎస్.ఎఫ్.ఏ లు మల్లేష్, వెంకటరెడ్డి, జిహెచ్ఎంసి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేను చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి ఓటు వేసి గెలిపించండి

**-గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా**

**-మరోసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే పెండింగ్లో ఉన్న సమస్యలని పరిష్కారం చేస్తా**

**- గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లని హరినాథ్ గౌడ్**



**మహేశ్వరం డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి)**గొల్లూరు గ్రామాన్ని ఆదర్శంతమైన గ్రామంగా తీర్చిదిద్దుతా అని గొల్లూరు కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఎల్లని హరినాథ్ గౌడ్ అన్నారు.స్థానిక గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా గొల్లూరు గ్రామంలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరినాథ్ గౌడ్ మాట్లాడుతూ గ్రామంలో గత సర్పంచ్ గా ఉన్నప్పుడు అధిక నిధులు తీసుకొచ్చు గ్రామాన్ని అభివృద్ధి చేయడం జరిగిందని అన్నారు. మరోసారి సర్పంచ్ అభ్యర్థిగా ప్రజల ముందుకు వస్తున్నానని మరోసారి గెలిపిస్తే గ్రామంలో ఉన్న పెండింగ్ సమస్యలు పరిష్కారం చేస్తూ గ్రామాన్ని ఆదర్శవంతమైన గ్రామంగా తీర్చి దిద్దుతానని హరినాథ్ గౌడ్ అన్నారు. గ్రామంలో ఇప్పటివరకు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అభివృద్ధి పనులు చేయడం జరిగిందని మరోసారి గెలిపిస్తే గ్రామంలో పెండింగ్లో ఉన్న సమస్యలు, ఇతర సమస్యలు ఏమి ఉన్న ప్రజల సహకారంతో అభివృద్ధి వేసి చూపిస్తానని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు ఇంకా రావాల్సినవి చాలా ఉన్నాయి వాటిని నిరు పేదలను గుర్తించి ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇచ్చే విధంగా నిరంతరం కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజీ వాటర్ ఇతర సమస్యలు ఏవి ఉన్న గెలిచిన వెంటనే పరిష్కారం చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తానని మరొకసారి బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని హరినాథ్ గౌడ్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరు పేదలకు ఎల్లప్పుడు అండగా ఉండే పార్టి కాంగ్రెస్ పార్టి

**- టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్**



**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** నిరుపేదలకు ఎల్లప్పుడూ అండగా ఉండే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని టిపిసిసి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు దేవరకంటి మస్తాన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం అల్లాపూర్ డివిజన్ లో కొత్తగా ఏర్పాటు అవుతున్న గాయత్రి నగర్ డివిజన్ 254 లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రజా పాలన ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, విధానాలను నచ్చి చేరుతున్న 100 మంది ఇతర పార్టి నాయకులు, కార్యకర్తలను టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి నియోజకవర్గ ఇన్చార్జి బండి రమేష్ స్వాగతం పలుకుతు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతు ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టి అభివృద్ధి చూసి కాంగ్రెస్ పార్టీలో చేరుతున్న ఈ చేరికలు కాంగ్రెస్ పార్టీకి మరింత బలాన్ని చేకూరుస్తాయని స్పష్టం చేశారు. అలాగే దేశంలో ఘనమైన చరిత్రగల పార్టి కాంగ్రెస్ పార్టి, కాంగ్రెస్ పార్టి ఎప్పుడు పేదలకు అండగా ఉండే పార్టి కాంగ్రెస్ పార్టి, సంక్షేమ పథకాలలో ఉచిత బస్సు, గృహ జ్యోతి, కొత్త రేషన్ కార్డులు, ఆరోగ్యశ్రీ (పది లక్షల ఆరోగ్య భీమా), ప్రజా ప్రభుత్వం తరపున డ్వాక్రా మహిళా గ్రూపులకు పెట్రోల్ పంపులు, ఆర్టీసీ బస్సుల కాంట్రాక్టులు ప్రభుత్వం ఇస్తుందన్నారు. రాబోయే రోజులలో అర్హులైన ప్రజలందరికి రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇతర సంక్షేమ పథకాలు వచ్చే విధంగా చూస్తానన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం లో పాత డివిజన్ల తో పాటు కొత్తగా ఏర్పాటైతున్న 15 డివిజన్లలో కాంగ్రెస్ పార్టి జండా ఎగురుతే నియోజకవర్గం లో ఇంటిగ్రాటెడ్ స్కూల్స్, విధ్యా, వైద్యం, స్థానిక సమస్యలు, తాగు నీరు, రోడ్లు, డ్రైనేజి, కమ్యూనిటీ హాల్స్ ఇతర అభివృద్ధి తన వంతు కృషి చేస్తానని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో టిపిసిసి అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, నరసింహ యాదవ్, విట్టల్ రెడ్డి, కనకయ్య, రేష్మ, రవి ముదిరాజ్, సుంకన్న, రంగా రావు, జమీర్, రఘుపతి రెడ్డి, సప్పిడి భాస్కర్, రవి ముదిరాజ, అహమ్మద్, పల్లపు వేణు, జమీల్, రంగారావు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అభ్యర్థులు ఐదుగంటలకు ప్రచారం ముగించాలి

**-మహేశ్వరం ఎంపిడిఓ శైలజ రెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 15,(ప్రజా జ్యోతి)**మహేశ్వరం మండలంలో మూడో విడత పంచాయతీ ఎన్నికల ప్రచారం సోమవా రం సాయంత్రం ఐదు గంటలకు ముగియ నున్నట్లు ఎంపిడిఓ శైలజారెడ్డి తెలిపారు. ప్రచార గడువు ముగిసిన అనంతరం అభ్యర్థులు ఎలాం టి ర్యాలీలు, సౌండ్ సిస్టమ్ లు, ఇంటింటి ప్రచారం నిర్వహించరాదని స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరి ంచారు. నిబంధనలకు లోబడి అభ్యర్థులు సహకరించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

# గోల్లూరు గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

**- గ్రామంలో ఉచిత హెల్త్ క్యాంపు ఉచితంగా ఆటో సౌకర్యం కల్పిస్తా**

**- గ్రామ సర్పంచ్ స్వతంత్ర అభ్యర్థిగా గెలిపిస్తే గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతా**

**- టూత్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**

**- గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు**



**మహేశ్వరం, డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి)** గోల్లూరు గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు అన్నారు.గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం గోల్లూరు గ్రామంలో గోల్లూరు గ్రామ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా మంద రాజు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన గొల్లూరు గ్రామంలో గ్రామ ప్రజలు మహిళలతో ర్యాలీ నిర్వహిస్తూ ప్రచారాన్ని నిర్వహించారు. గ్రామంలో ప్రజలకు ఆరోగ్య ఇబ్బందులు ఉన్నందున ఈ రెండు మూడు నెలలకు ఒకసారి ఉచిత హెల్త్ క్యాంపు పెట్టిస్తానని అలాగే సౌకర్యం లేనందున ఉచితంగా ఒకరికి ఆటో కోని ఇస్తానని దాంతో ప్రజలకు రవాణా సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తానని గ్రామ ప్రజలు నన్ను ఆశీర్వదించి టూట్ పేస్ట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. గ్రామంలో ప్రజలకు ఎలాంటి సమస్యలు ఉన్న ప్రజాభివృద్ధి విషయంలో రాజు పడకుండా ప్రజా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన అన్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ఉన్నాయని సమస్య పరిష్కారం కోసం నేను గెలిచిన వెంటనే పరిష్కారం చేస్తానని మంద రాజు అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం

**-గ్రామానికి అంబులెన్స్ జిమ్ సెంటర్ గ్రంథాలయం ఏర్పాటు చేస్తా**
**-ప్రజలకు ఏ సమస్య రాకుండా అండగా ఉంటా**
**- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేస్తా**
**- సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా భారీ మెజార్టీంచాలి గెలిపించాలి**
**- సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్**



**మహేశ్వరం డిసెంబరు 15, (ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థిని గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యం అవుతుందని సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ గౌడ్ అన్నారు. సిరిగిరి పురం గ్రామంలో ఎన్నికల ప్రచారంలో భాగంగా సిరిగిరిపురం గ్రామ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి ఇంద్రకంటి మంజుల వెంకటేష్ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సర్పంచ్ గా గెలిస్తే అభివృద్ధి కార్యక్రమాల గురించి ఓటర్లకు వివరిస్తూ ఉంగరం గుర్తుకు ఓటు వేయాలని విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రచారం చివరి దశకు చేరుకుండడంతో మరింతగా ప్రచారం ముమ్మరం చేస్తూ కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్న అభివృద్ధి గురించి వివరిస్తూ ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా మంజుల వెంకటేష్ మాట్లాడుతూ గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తామని ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డ్,సిసి రోడ్లు, వీధిలైట్లు బస్సు సౌకర్యం, మౌలిక వసతులు కల్పిస్తామని ఓటర్లకు హామీ ఇచ్చారు. గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలు ఉంగరం గుర్తుకు ఓటు వేసి భారీ మెజారితో గెలిపించాలని మంజుల వెంకటేష్ కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మోహన్ రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పూడూరు పేరిట జిహెచ్ఎంసి డివిజన్ ఏర్పాటు చేయాలి



**మేడ్చల్, డిసెంబర్ 15(ప్రజాజ్యోతి):** మున్సిపాలిటీని రెండుగా విభజించి జీహెచ్ఎంసిలో కిష్టాపూర్ పేరుతో ఏర్పాటు చేసిన డివిజన్ ను పూడూరు పేరుతో ఏర్పాటు చేయాలని పూడూరు గ్రామస్తులు కోరారు. ఈ మేరకు సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ లో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయేందర్ రెడ్డికి,జీహెచ్ఎంసి ప్రధాన కార్యాలయం,మేడ్చల్ డిప్యూటీ కమిషనర్ చంద్ర ప్రకాష్ రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీహెచ్ఎంసీ అధికారులు ఏకపక్షంగా వ్యవహరిస్తూ కిష్టాపూర్ వార్డును ఏర్పాటు చేస్తున్నట్లుగా గెజిట్ విడుదల చేయడం సరికాదన్నారు. వార్డుల డీలిమిటేషన్ ప్రక్రియసరిగా లేదని జీహెచ్ఎంసీ అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వార్డుల విభజన చేయడం పట్ల అభ్యంతరం వ్యక్తం చేశారు. మేడ్చల్ మున్సిపాలిటీకి అనుబంధ గ్రామంగా కొనసాగిన కిష్టాపూర్ ను డివిజన్ వార్డుగా ఏర్పాటు చేయడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. పూడూరు,కిష్టాపూర్ కన్నా విస్తీర్ణంలో పెద్ద గ్రామమని 3500ఎకరాల రెవెన్యూ భూముల ఉన్నాయన్నారు. అంతేకాకుండా 4200మంది ఓటర్లు ఉన్నారన్నారు. దీంతోపాటుగా 14గ్రాములకు కేంద్రంగా ఆదర్శ రైతు సేవా సహకార సంఘం కొనసాగుతుందని గురుచేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,పల్లె దవాఖాన,వెటర్నరీ ఆసుపత్రి,పోస్ట్ ఆఫీస్,గ్రంథాలయంతోపాటు వార్డు కార్యాలయం ఉందన్నారు. అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో దూసుకుపోతున్న పూడూరును డివిజన్ గా జీహెచ్ఎంసీ అధికారులు ఏర్పాటు చేయాలని కోరారు. గ్రామంలో మౌలిక సదుపాయాలైన సెంట్రల్ అండర్ గ్రౌండ్ డ్రైనేజీ,స్ట్రీట్ లైట్స్,ఇంటింటికీ గ్యాస్ పైపు లైన్ సరఫరా సౌకర్యం అద్భుతంగా ఉన్నాయన్నారు. వినతి పత్రం అందజేసిన వారిలో గ్రామస్తులు సొసైటీ మాజీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి,మాజీ ఎంపీటీసీ సింగరేణి పోచయ్య,సొసైటీ మాజీ డైరెక్టర్ శేఖర్ రెడ్డి,మాజీ వార్డు సభ్యుడు తుపాకుల కృష్ణ,నాయకులు పుట్నాల నర్సింహులు ఉన్నారు.

# కవిత చేసిన ఆరోపణలపై పూర్తి స్థాయి విచారణ, ఐడిపిఎల్ భూములపై సర్వే చేయాలి

**-పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది**
**- పీసీసీ సభ్యులు, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**




**కూకట్ పల్లి, డిసెంబర్ 16 (ప్రజా జ్యోతి) :** 2014 నుండి ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని స్థానిక ఎమ్మెల్యేపై, ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని సత్యం శ్రీరంగం డిమాండ్ చేశారు. ఈ ప్రజా ప్రభుత్వంలో మా ప్రియతమ నేత రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రపంచ దృష్టిని ఆకర్షించే రెండు అద్భుతాలు ఈ రాష్ట్రంలో జరిగినాయి, తెలంగాణ ప్రజలందరూ చూశారు. గ్లోబల్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా కూడా హైదరాబాద్ నగరాన్ని తెలంగాణ రాష్ట్రాన్ని ఒక్కసారి ప్రపంచం దృష్టిని ఆకర్షించే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం అద్భుతమైన ఏర్పాట్లు చేసిందన్నారు. హైదరాబాద్ నగరంలో రోజు రోజుకీ పెరుగుతున్న అవసరాలను దృష్టిలో పెట్టుకొని, భవిష్యత్తు తరాల అవసరాలకు అనుగుణంగా మరో కొత్త నగరాన్ని నిర్మించాల్సిన అవసరం ఏర్పడింది అన్నారు. ఈ నగరం ఆధునిక సాంకేతికతలతో, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలతో, విస్తృత ఉపాధి అవకాశాలతో యువతకు ఆశాజ్యోతి గా నిలవాలి. అందుకే సంపూర్ణ ప్రణాళికతో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే 'ఫ్యూచర్ సిటీ' నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసింది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో సరికొత్త చరిత్ర సృష్టిస్తోందనీ తెలంగాణ విజన్ 2047 డాక్యుమెంట్‌తో పాటు, ప్రజా ప్రభుత్వం అమలు చేస్తున్న విప్లవాత్మకమైన పాలసీలు.. ఇప్పుడు ప్రపంచంలోని పెద్ద పెద్ద కంపెనీల దృష్టిని ఆకర్షిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మరో మూడు అగ్రశ్రేణి బహుళజాతి కంపెనీలు తమ జీసీసీ కేంద్రాలను నగరంలో ఏర్పాటు చేయనున్నాయి. ఈ పెట్టుబడుల ప్రవాహం స్థానికంగా వేలాది ఉద్యోగాలను సృష్టించడమే కాకుండా.. స్థిరాస్తి రంగానికి కూడా బలాన్ని అందిస్తోంది అన్నారు." గోట్ ఇండియా ట్రిప్ " అనేది గ్రోత్ అంటేనే గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం అది ఒక ప్రైవేట్ కార్యక్రమం. ఆ కార్యక్రమానికి ఈ రాష్ట్ర ప్రభుత్వం ఒక అవకాశంగా ఉపయోగించుకొన్నారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసం, విద్యార్థుల, క్రీడాకారుల భవిష్యత్తు కోసం అని తెలంగాణ ప్రజలు అర్థం చేసుకున్నారు కాబట్టే, పెద్ద ఎత్తున ఈ ముఖ్యమంత్రి నిర్ణయాన్ని స్వాగతించి హర్షం వ్యక్తం చేశారని అన్నారు. ఐడిపిఎల్ భూముల గురించి వచ్చింది భూముల గురించి మేము చెప్తున్నాం ఐడిపిఎల్ భూముల్లో కూడా ఆ ఐడిపిఎల్ భూములు ఇప్పుడు ఇందిరానగర్ కాలనీ ఉంది అక్కడ దాని గురించి కూడా కొంచెం చెప్పాలి ఎందుకంటే కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి కవితమ్మ మీరు వీటి మీద చెప్పారు కదా, మీ దాని గురించి ఎలా ఇచ్చారో, వీటి మీద ఎమ్మెల్యే, కృష్ణారావు మీద అన్ని ఆధారాలు బయట పెడతన్నారు. నేనే బాధితుడిని దానికి ఇలాంటివి ఎన్నిఎమ్మెల్యే వారి షాడో చేసింది ఎంత అవినీతి, అక్రమాలు ఎన్ని ఉన్నాయో ఇవన్నీ కూడా బయటికి రావాల్సిన అవసరం ఉంది. కూకట్ పల్లి నియోజకవర్గం ఐడిపిఎల్ భూముల గురించి, కవితమ్మ చెప్పింది వాస్తవం కొంత, అవాస్తవం కొంత ఉంది. ఈస్ట్ సైడ్ అంతా ఐడిపిఎల్ భూమి ల్యాండ్ కాంపౌండ్ ఉంటది. వాళ్ళేం కబ్జా పెట్టలేదు వాళ్ళు 40 సంవత్సరాల నుంచి అక్కడ నివాసం ఉంటున్న గుడిసె వాసులు, చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు, అంతకు ముందు రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంతకు ముందు ముఖ్యమంత్రి అయిన మొన్న కేసీఆర్ అయినా ఇప్పుడు రేవంత్ రెడ్డి అయినా అక్కడ అభివృద్ధి ఏమి జరగలేదు కానీ మా రేవంత్ రెడ్డి మొన్న పార్లమెంట్ సభ్యుడుగా గెలిచిన రోజు నేనే ప్రత్యక్ష సాక్ష్యంగా ఆ రోజు అక్కడ తీసుకెళ్తే న్యాయం చేద్దాం వీళ్ళంతా మొత్తం పాలమూరు జిల్లా నుంచి బతకడానికి వచ్చినోళ్లే పాలమూరు వాసులు అక్కడంతా వీళ్ళకి న్యాయం చేయాలని ఆనాటి మా పార్లమెంట్ సభ్యుడు ఈనాటి ముఖ్యమంత్రి ఆయన గెలిచిన మొట్టమొదటి ఎంపీ ఫండ్స్ నుంచి ఆ బస్తీలో ఫస్ట్ టైం ఇందిరానగర్ బస్తీలో ఫస్ట్ టైం ప్రభుత్వ నిధులతో కార్యక్రమాలు మొదలు పెట్టాం మా ముఖ్యమంత్రి నాయకత్వంలోఆ రోజు నుంచి తర్వాత ఎమ్మెల్యే కొన్ని ఫండ్స్ ఇచ్చి మొత్తం రోడ్స్, డ్రైనేజ్, పనులు అయ్యాయి. వాళ్ళు కబ్జా పెట్టడానికి అక్కడకి పోలేదు, పక్కకు జరగలే వాళ్ళు గుడిసెల్లో వాళ్ళే ఉన్నారు. ఇప్పుడు కవిత ఎమ్మెల్యే గేమ్ లో అక్కడ డెవలప్మెంట్స్ అన్నీ ఆపేశారు. మీరు మీరు కొట్టుకోండి మాకేం అభ్యంతరం లేదు కానీ ఆ డెవలప్మెంట్ దాంట్లో రావద్దు అని కోరుకుంటున్నాం. ఎందుకంటే ఆ రోజు ముఖ్యమంత్రి, పార్లమెంట్ సభ్యుడుగా ఆ నిధులు ఇచ్చిన రోజు ఆయన జీహెచ్ఎంసి కౌన్సిల్ లో కూడా మాట్లాడాడు. ఆ నిధులు పర్యవేక్షించడానికి మాలాంటి వాళ్ళని ప్రత్యేకంగా పెట్టాడు. అవన్నీ ఆరోజు సద్వినియోగం అయ్యేలాగా చేశాం. మేము ఎమ్మెల్యే కి ఇక్కడి నుంచి ఛాలెంజ్ చేస్తున్నాం ఎమ్మెల్యే మీరు అదే గేమ్ లో భాగంగానే అక్కడ వర్క్ ఆపేశారు మాకు తెలుసు ఆ విషయం. మీకు ఛాలెంజ్ కాదు, మీకు విన్నవిస్తున్నాం. మీ దగ్గర ఉన్న ఆధారాలన్నీ బయట పెట్టాలని ఎట్టి పరిస్థితుల్లో ఇలాంటి అవినీతి పరుల భరతం పట్టే సమయం ఆసన్నమయింది. ఈయన ఒక్కడే కాదు, మీ ప్రభుత్వం ఉన్న 10 సంవత్సరాల్లో మీ దగ్గర నుంచి మీ అన్న దగ్గర నుంచి మీ బావ దగ్గర వరకు ఈ వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, వందల ఎకరాల భూములు ఎలా కబ్జా పెట్టారు అని, వీళ్ళ ఆస్తులు ఏంది 2009లో వీళ్లకు ఎంత ఆస్తులు ఉన్నాయి. 2014లో ఎమ్మెల్యే అయినాక ఏంది ఈరోజు పరిస్థితి ఏంది వీళ్ళందరికీ ఇన్నిన్ని లక్షల కోట్ల రూపాయలు, వందల ఎకరాల భూములు ఎలా వచ్చినయి, ఇన్ని బిల్డింగులు ఎలా వచ్చినయి ఇంత ఇన్కమ్ ఎట్లా అయ్యింది. ఆ రోజు ఇన్కమ్ టాక్స్ ఏంది ఈరోజు ఇన్కమ్ టాక్స్ ఏంది నివేదికలు ఇవ్వండి. సమగ్ర విచారణ చేయాలని ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాం. కూకట్‌పల్లి నియోజకవర్గంలో మా ఎమ్మెల్యే మీద కూడా సమగ్ర విచారణ చేయాలి. మీ హయాంలో 10 సంవత్సరాల్లో ఉన్న చెరువుల కబ్జాలు, నాలాలు బయటికి తీయాలి. నేనే బాధితుడిని అని చెప్పా మీకు ఇంతకుముందు వీటన్నిటికీ మేము విచారణ జరగాలి. అప్పుడున్న కబ్జాలు, ఇప్పుడున్న కబ్జాలు, అప్పుడున్న అక్రమ కట్టడాలు, పార్కుల కబ్జాలు, నాలాల కబ్జాలు, చెరువుల కబ్జాలు అన్నీ బయటికి రావాల్సిన అవసరం ఆవశ్యకత ఉందన్నారు. ఈ రోజు ఆ అవకాశం టైం వచ్చింది బయటికి రావాల్సిన పని వచ్చిందని అన్నారు. ఇలా దుర్మార్గమైన ఆటలు కట్టించే టైం వచ్చింది. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆక్రమణకు గురైన భూములను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యేపై ఇందులో ప్రమేయం ఉన్న వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ని విజ్ఞప్తి చేస్తున్నాం అని అన్నారు.

# గంగారం గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తా

**గ్రామంలో హనుమాన్, పోచమ్మ గుడ**
**గ్రామ పంచాయతీ బిల్డింగ్ కట్టిస్తా**
**గ్రామంలో స్ట్రీట్ లైట్లు సీసీ రోడ్లు డ్రైనేజీ వాటర్ మౌలిక వసతులు కల్పిస్తా**
**పేద ప్రజలకు ఇలాంటి కష్టం రాకుండా అండగా ఉంటా**
**గతంలో చేసిన అభివృద్ధి చూసి ఆశీర్వదించి మళ్లీ గెలిపించాలి**
**బ్యాట్ గుర్తుకే ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలి**
**గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్**



**మహేశ్వరం డిసెంబర్ 15, (ప్రజా జ్యోతి)** గంగారం గ్రామాన్ని తిరుగులేని అభివృద్ధి చేస్తానని గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్ అన్నారు. గ్రామ సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మహేశ్వరం మండల కేంద్రం గంగారం గ్రామంలో గంగారాం గ్రామ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా వీర నాయక్ ఎన్నికల ప్రచారాన్ని భారీ ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ బ్యాట్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని వీరా నాయక్ కోరారు. ఈ సందర్భంగా సర్పంచ్ అభ్యర్థి వీర నాయక్ మాట్లాడుతూ గతంలో సర్పంచిగా గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేశానని పెండింగ్లో ఉన్న సమస్యలు కానీ అభివృద్ధి గెలిచిన వెంటనే ప్రజలకు ఇబ్బంది లేకుండా చేస్తానని వీరా నాయక్ అన్నారు. గ్రామంలో హనుమాన్ దేవాలయం,పోచమ్మ గుడి, గ్రామ పంచాయతీ బిల్డింగ్, అయ్యప్ప స్వాములకు సన్నిధానం కట్టిస్తానని వీరా నాయక్ హామీ ఇచ్చారు. అదేవిధంగా గ్రామంలో సిసి రోడ్లు డ్రైనేజ్ వాటర్ పలు అభివృద్ధి కార్యక్రమాలు గెలిచిన వెంటనే ప్రజలకు చేస్తానని అన్నారు. గ్రామంలో ప్రజలకు మంచి చెడు అన్నిటికీ ముందు ఉంటానని ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ ప్రజలకు అండగా ఉంటానని వీరా నాయక్ అన్నారు ప్రజలకు సేవ చేయాలన్న లక్ష్యంతో ప్రజల ముందుకు వచ్చానని ప్రజలు బ్యాట్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వీరా నాయక్ కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అడ్డగోలుగా డివిజన్ల విభజన ప్రక్రియ రవికుమార్ యాదవ్

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** జీహెచ్ఎంసీ పరిధిలోకి పలు డివిజన్ల కలుపుతూ ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా 300 డివిజన్లు గా విభజించిన కాంగ్రెస్ ప్రభుత్వంజనాభా ప్రాతిపదికన విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా ,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది.బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్.గత కొన్ని రోజుల క్రితం ఓ.ఆర్.ఆర్. లోపల ఉన్న ప్రాంతాలను జీహెచ్ఎంసీ పరిధిలోని తీసుకువస్తూ ఉన్న డివిజన్లు విభజిస్తూ ఇష్టారీతిగా 300 డివిజన్లు విభజిస్తూ డివిజన్ల సరిహద్దులను ప్రకటిస్తూ ఇచ్చిన జీవో పై అభ్యంతరాలను తెలుపుతూ.. శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్ హేమంత్ కి మాజీ శాసనసభ్యులు,బిజెపి తెలంగాణ డెలిమిటేషన్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కి బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు ని పలు డివిజన్ల విభజన ప్రక్రియ సరిగా చేపట్టలేదని,సరిగా సరిహద్దులను ఏర్పాటు చేయాలని కోరుతూ శేరిలింగంపల్లి బీజేపీ నాయకులతో కలిసి వినతి పత్రం అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉంది కదా అని అడ్డగోలుగా డివిజన్ల విభజించడం సరైన పద్ధతి కాదన్నారు, శేరిలింగంపల్లి డివిజన్ విభజన లో దాదాపు 70,000 ఓటర్లు అలాగే ఉన్నారన్నారు, మసీద్ బండ డివిజన్ 12 బూతులకే పరిమితమైందని,కావున శేరిలింగంపల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి కాలనీ,రాజీవ్ గృహ కల్ప, ఆరంభ టౌన్ షిప్ ,సందయ్య నగర్,సురభి కాలనీ నుండి గోపి చెరువు నాలా మీద నుండి చాకలి చెరువు నాలా మీదగా అరబిందో గ్రేటర్ కమ్యూనిటీ లను మసీద్ బండ డివిజన్ లో కలపాలని, అలాగే బి. కే ఎన్క్లేవ్ డివిజన్ ను మక్త గ్రామస్థుల కోరిక మేరకు మక్త మహబూబ్ పేట్ డివిజన్ గా మార్చాలని కోరామన్నారు,అలాగే మాత్రు శ్రీ నగర్ డివిజన్ సరిహద్దుల ఏర్పాటు కూడా గందరగోళంగా ఉందన్నారు, అసలు ఈ డివిజన్ల విభజన ప్రక్రియ జనాభా ప్రాతిపదికన



విభజించారా లేకా ఓటర్ల జాబితా ప్రకారం విభజించారా,ఏ ప్రాతిపదికన విభజించారో ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు,గూగుల్ మ్యాప్ తో డివిజన్లను విభజించిన ఘనత ఒక్క కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు, విభజన ప్రతిపాదన పెట్టినప్పుడు కనీసం ప్రజల నుండి గాని పొలిటికల్ పార్టీల నుండి గానీ సలహాలు,సూచనలు తీసుకోవాలి అనే సోయా లేకుండా పోయిందన్నారు,మీరు ఇచ్చిన సరిహద్దుల లో ఏ కాలనీ,ఏ బస్తీ ఏ డివిజన్ పరిధిలోకి వెళుతుందో కనీసం ప్రభుత్వానికైనా తెలుసా అని ప్రశ్నించారు,ఇదే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన కొనసాగిస్తే రాబోయే రోజుల్లో ఏ ఎన్నిక జరిగినా మీ పార్టీ నీ,మీ ప్రభుత్వాన్ని ప్రక్కకు కూర్చోబెడతారన్నారు,తెలంగాణ ప్రజలు చాలా చైతన్యవంతులని మీరు చేస్తున్న ప్రతి ఒక్కటి గుర్తుపెట్టుకుని అన్నింటికీ ఒక్కరోజు సమాధానం చెబుతారని హితవుపలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, బుచ్చి రెడ్డి,కంటేస్టేడ్ కార్పొరేటర్ ఎల్లేష్,సీనియర్ నాయకులు వసంత్ యాదవ్,ఆంజనేయులు సాగర్,గణేష్ ముదిరాజ్,పట్టాభిరామ్, పద్మ, శ్రీనివాస్,రవి నాయక్ మొదలగు వారు పాల్గొన్నారు.

# జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ సంస్థ మరో సరికొత్త వాహనాన్ని మార్కెట్ లోకి విడుదల చేసింది

**బోయిన్ పల్లి, డిసెంబర్ 15. (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ లోని బోయినపల్లి లో గల జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ సంస్థ మరో సరికొత్త వాహనాన్ని మార్కెట్స్ లోకి విడుదల చేసింది ఆటోమోటివ్ ఎంజి షోరూమ్ లో నూతన కారు ఆవిష్కరణ కార్యక్రమానికి కార్తికేయ సినీమా హీరో నిఖిల్ సిదార్థ్ ముఖ్య అతిధిగా పాల్గొని ఆటోమోటివ్ మ్యాన్ ఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సాంఘ్వి,నిర్వాహకులు డి సుదర్శన్,వడ్డె శ్రీనివాస్ లు అయన తో కలిసి నూతన కారు ను మార్కెట్ లోకి విడుదల చేసారు . ఈ సందర్భంగా ఆయన స్థానిక కారు షోరూమ్ కు వచ్చిన విషయం తెలుసుకున్న స్థానిక బోయినపల్లి ప్రజలు పెద్ద ఎత్తున అక్కడికి చేరుకొని ఆయనతో సెల్ఫీలు దిగేందుకు ప్రయత్నించారు.అయితే స్థానిక ప్రజలను ఆయన ఏమాత్రం అసంతృప్తి పరచకుండా ఎంతో ఓపికతో ప్రతి ఒక్కరితో సెల్ఫీలు దిగి వారందరికీ సహకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త కారు కు ముందు, వెనుక బంపర్ డిజైన్, కొత్త గ్రిల్ డిజైన్, కొత్త అల్లాయ్ వీల్స్‌తో అద్భుతమైన బాహ్య రూపాన్ని కలిగి ఉందని కార్తికేయ తెలిపారు. ఇది ఉన్నతమైన డిజైన్, అధునాతన సాంకేతికత మరియు సున్నితమైన సౌకర్యాల అద్భుతమైన సమ్మేళనంతో కూడిన ఈ వాహనం హైదరాబాద్‌లో ధర రూ. 11.99 లక్షల నుండి ప్రారంభమవుతుందని వెల్లడించారు. అనంతరము జేఎస్‌డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అనురాగ్ మెహ్రొత్రా మాట్లాడుతూ హెక్టర్ మా తొలి పేరు ఎంజీ బ్రాండ్‌కు త్వరగా పర్యాయపదంగా మారింది, దాని అరంగేట్రం నుండి 1,50,000 మంది కస్టమర్లతో భారతదేశంలో అత్యంత ప్రియమైన ఎస్ యూ వి లలో ఒకటిగా అవతరించింది. ఆల్-న్యూ ఏం జి హెక్టర్‌తో, దాని డిజైన్, సౌకర్యం మరియు సాంకేతికతను మెరుగుపరచడం ద్వారా, సాటిలేని విలువ ప్రతిపాదనను అందించడం ద్వారా మేము ఈ వారసత్వాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్తాము. అని అన్నారు



నిజంగా అధునాతన మొబిలిటీ కొద్దిమందికి మాత్రమే ప్రత్యేకమైన లగ్జరీ కాకూడదని మేము విశ్వసిస్తున్నాము అని తెలిపారు ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీ రాజీవ్ సంఘ్వి మాట్లాడుతూ కొత్త ఏం జి హెక్టర్‌ను పరిచయం చేయడానికి మేము సంతోషిస్తున్నామని దాని బోల్డ్ న్యూ ఆరా హెక్స్ గ్రిల్, భారతదేశంలోనే అతిపెద్ద 14-అంగుళాల పోర్ట్రెయిట్ ఇన్ఫోటైన్‌మెంట్ స్క్రీన్ మరియు అధునాతన ఐ-స్వైప్ టచ్ నియంత్రణలతో, కొత్త హెక్టర్ ప్రీమియం అనుభవాన్ని మెరుగుపరుస్తుందినది అన్నారు ఈ లాంచ్ కస్టమర్లను మరింత ఉత్తేజపరుస్తుందని మరియు ప్రీమియం ఎస్ యూ వి విభాగంలో ఆటోమోటివ్ ఏం జి స్థానాన్ని బలోపేతం చేస్తుందని మేము విశ్వసిస్తున్నాము అని మీడియా కు వివరించారు కార్యక్రమం లో షో రూమ్ నిర్వాహకులు , సిబంది పాలున్నారు కాగా సిదార్థ్ నటిస్తున్న నూతన చిత్రం టీజర్ను ప్రదర్శించడం తో అభిమానులు స్థానిక ప్రజలు వయువతి యువకులు కేరింతలు కొడుతూ సందడి చేసారు.

# హయత్ నగర్ రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం

**అబ్దుల్లాపూర్ మెట్టు డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** రోడ్డు ప్రమాదంలో ఓ యువతి దుర్మరణం చెందగా మరో వ్యక్తి గాయాల పాలైన సంఘటన హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ వెంకట్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ వినాయక నగర్ కాలనీలో యంసాని పాండు(50)అనే వ్యక్తి నివసిస్తున్నాడు. ఆయన కూతురు ఐశ్వర్య(19)మహబూబ్ నగర్ లో ఎంబీబీఎస్ సెకండియర్ చదువుతోంది. ఈ క్రమంలో తన కూతురు ఐశ్వర్యను మహబూబ్ నగర్ లోని కాలేజీకి పంపించడం కోసం హయత్ నగర్ లోని బస్ స్టేషన్ లో బస్సు ఎక్కించేందుకు పాండు ఐశ్వర్య ఇద్దరు ఆర్టీసీ కాలనీ దగ్గర అవతలి వైపు నడుచుకుంటూ రోడ్డు దాటేందుకు వెళుతుండగా క్రెటా కార్(టీఎస్ 07కేజీ 9006)డ్రైవర్ ఎల్బీనగర్ నుండి హయత్ నగర్ వైపు అతివేగంగా అజాగ్రత్తగా వాహనం నడుపుకుంటూ వచ్చి ఇద్దరినీ బలంగా ఢీ కొట్టి తన వాహనాన్ని ఆపకుండా అక్కడినుండి పారిపోవడం జరిగింది. ఈ ప్రమాదంలో ఐశ్వర్య తలకు ఈ ప్రమాదంలో ఐశ్వర్య తలకు తీవ్రంగా గాయాలు కావడంతో ఘటన స్థలంలోనే దుర్మరణం పాలయ్యింది. ఎంసాని పాండు కాలు విరిగిపోయి ప్రస్తుతం హయత్ నగర్ లోని నీలాద్రి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నాడు. నిర్లక్ష్యంగా అతివేగంగా కారు నడిపి ఒకరి మృతికి మరొక వ్యక్తికి తీవ్ర గాయాలకు కారణమైన కారు డ్రైవర్ పై తగు చర్యలు తీసుకోవాల్సిందిగా పాండు సోదరుడు సోమ వెంకటేశం ఫిర్యాదు మేరకు హయత్ నగర్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ పి.నాగరాజు గౌడ్ పర్యవేక్షణలో దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.



# పలు సమస్యలపై బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్ ప్రజావాణిలో వినతి



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** హాఫీజ్‌పేట్ మదీనాగూడ డివిజన్స్ పరిధిలో పారిశుద్ధ్యం,రోడ్లు,వీధి లైట్ల సమస్యల పై అధికారులకు ప్రజావాణి లో వినతి బిజెపి నాయకులు బోయిని మహేష్ యాదవ్. మదీనాగూడ /హాఫీజ్ పేట్ డివిజన్ పరిధిలోని పలు కాలనీ బస్తి ప్రాంతాల్లో నెలకొన్న పారిశుద్ధ్యం,రోడ్లు, వీధి లైట్లు,పార్కుల నిర్వహణ సమస్యల పై బిజెపి రాష్ట్ర నాయకులు బోయిని మహేష్ యాదవ్ ఆధ్వర్యంలో సంబంధిత అధికారులకు వినతి పత్రం అందజేశారు. హుడా కాలనీ,శాంతినగర్, గంగారం ,సుభాష్ నగర్, ఇంజనీర్స్ ఎంక్లేవ్, ఆర్టీసీ కాలనీ, మదీనాగూడ విలేజ్, రావకృష్ణ నగర్,మంజీరా పైప్‌లైన్ రోడ్ తదితర ప్రాంతాల్లో నత్తనడకన సాగుతున్న రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలని, అవసరమైన చోట్ల కొత్త రోడ్లకు టెండర్లు పిలిచి యుద్ధప్రాతిపదికన పనులు చేపట్టాలని డిమాండ్ చేశారు. అలాగే చెత్త ఆటోలు సక్రమంగా రాకపోవడం వల్ల చెత్త కుప్పలు పేరుకుపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, క్రమం తప్పకుండా శుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. వీధి లైట్లు పనిచేయకపోవడం వల్ల ప్రజల భద్రతకు ముప్పు ఏర్పడుతోందని,లైట్లను నిరంతరం తనిఖీ చేసి వెంటనే రిపేర్ చేయాలని సూచించారు. పార్కుల నిర్వహణలో పారదర్శకత పాటించి, లైటింగ్ మరియు నిర్వహణ బాధ్యతలను అలాగే పై తెలిపిన సమస్యలన్నిటిని సమర్థవంతంగా చేపట్టాలని చందానగర్ డిప్యూటీ కమిషనర్ కి ఫిర్యాదు ద్వారా తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డివిజన్ బిజెపి సీనియర్ నాయకులు రమణయ్య, పవన్, సత్యనారాయణ రాజు, సురేష్ కురుమ,పాలం రామ్ రెడ్డి రామచందర్ రెడీ శ్రీనివాస్,శివ చందు,కుమార్, మల్లేషన్న, రమేష్,దేవేందర్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా జ్యోతి ఎఫెక్ట్

# మక్త మహబూబ్ పేట్ గ్రామం లో విద్యుత్ పోల్స్ పరిశీలన

**శేరిలింగంపల్లి,డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి):** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని మియాపూర్ డివిజన్ లో గల మక్తా మహబూబ్ పేట్ గ్రామం లో చాలా చోట్ల విద్యుత్ స్తంభాలు పురాతనమై పక్కకు వంగిపోగా మరో చోట రోడ్డు మధ్యలో ఉండవి ప్రమాదభరితంగా మారాయనీ వీటి స్థానంలో కొత్త పోల్స్ వేయాలని గ్రామస్తులు అధికరులకు పిర్యాదు చేయగా స్పందించిన విద్యుత్ శాఖ అధికారులు సోమవారం రోజు గ్రామ%శీ% లో పర్యటించి వాటిని పరిశీలించారు. త్వరలోనే వీటిని మారుస్తామని అధికారులు తెలిపినట్లు బిజెపి సీనియర్ నాయకులు గుండె గణేష్ ముదిరాజ్ తెలిపాడు. ఈ కార్యక్రమంలో. లైన్ ఇన్స్పెక్టర్ రమేష్, లైన్ మెన్ పవన్, జాజేరావు శ్రీను, రాములు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాములకు 25 వ రోజు అల్పాహారం సేవ

**బోయిన్ పల్లి, డిసెంబర్ 15. (ప్రజా జ్యోతి):** తాడు బందు హనుమాన్ దేవాలయంలో శ్రీగణేష్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు జరుగుత ఓన్న అయ్యప్ప స్వాముల అల్పాహారం సేవలో భాగంగా, సోమవారం 25 వ రోజున భక్తులకు అల్పాహారం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీగణేష్ వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, ముప్పిడి మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## మొయినాబాద్ మండలంలోని ఎన్నుకోబడిన నూతన సర్పంచులు

**మొయినాబాద్ :డిసెంబర్ 15 ( ప్రజా జ్యోతి)**
మద్యపాగ కృష్ణ అండ్డపూర్ సర్పంచ్ బిఆర్ఎస్ పార్టీ, కేతిరెడ్డిపల్లి గొడుగు యాదయ్య స్వతంత్ర అభ్యర్థి, శ్రీరామ్ నగర్ సర్పంచ్ ఎరుపుల గీత, బిజెపి పార్టీ, కనకమామిడి సర్పంచ్ శ్రీ దివ్య మురళీధర్ రెడ్డి, తోలు కట్ట సర్పంచ్ రంజిత, బిఆర్ఎస్ పార్టీ, కాశింబౌలి సర్పంచ్ మాడీ రాజేందర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీ, ఎల్కాగూడా మొకిలా ప్రవీణ రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ, కుత్బుద్దీన్ గూడ సర్పంచ్ మహమ్మద్ పాషా, బిఆర్ఎస్ పార్టీ, ఎతుబారుపల్లి సర్పంచ్ చింత కింది ప్రవీణ్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ, చందానగర్ సర్పంచ్ తోక మురళి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ, నక్కలపల్లి సర్పంచ్ మంగళవారం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ, అప్పరెడ్డిగూడె కుప్పే పద్మ, కాంగ్రెస్ పార్టీ, నాగిరెడ్డి గూడ సర్పంచ్ కీసరి పద్మ సంజీవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ, మోత్కుపల్లి సర్పంచ్ సంపూర్ణ రాములు, కాంగ్రెస్ పార్టీ, చిన్న మంగళారం సర్పంచ్ తలారి లక్ష్మి, కాంగ్రెస్ పార్టీ, వెంకటాపూర్ సర్పంచ్ అర్చన, కాంగ్రెస్ పార్టీ, రెడ్డిపల్లి సర్పంచ్ మాణిక్యం (రాజు) బిజెపి పార్టీ, బాకారం జాగీర్ సర్పంచ్ ఎల్గని వెంకటేష్ గౌడ్, బిజెపి పార్టీ, మేడిపల్లి సర్పంచ్ మల్కాపురం శ్రీనివాస్ బిజెపి పార్టీ,

## చందనం చెరువు అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చెయ్యాలి...

**- ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి.**



**బాలాపూర్ డిసెంబర్ 15 (ప్రజాజ్యోతి)** చందనం చెరువు పనులు త్వరగతిన పూర్తి చేయాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా సోమవారం చందనం చెరువును సందర్శించి పలు విషయాల పై సంబంధిత అధికారులతో చర్చించారు . అంతరం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2021 వ సంవత్సరం లో చెరువు అభివృద్ధికి ప్రతి పాదనలు పంపగా ప్రస్తుతం 2కోట్ల 25లక్షలు మంజూరు అయినట్లు ఆమె తెలిపారు. మంజూరైన నిధుల ద్వారా చెరువు కట్ట లోపలి భాగం చుట్టూ రాళ్లతో కట్టి,బయట నుండి మున్సిపల్ డ్రైనేజీ నీళ్లు చెరువులకు రాకుండా కట్టుదిట్టం చేసే ప్రణాళిక,బాటసారులకు అనుకూల ఉండే విధంగా బాటలు తయారు చేయాలి. చెరువు చుట్టూ పచ్చని చెట్లు నాటి ,వీధి దీపాలు అమర్చాలన్నారు. చెరువు చుట్టూ ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించే విధంగా అభివృద్ధి పనులు త్వరగతిన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించామన్నారు. ఈ కార్యక్రమంలో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి, బొక్క రాజేందర్ రెడ్డి,పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి,సునీత,విజయలక్ష్మి, అంజయ్య, అనిల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ పుట్టినరోజు వేడుకలు



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్ నగర్ టీ – నగర్ కాలనీలోని క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో లింగోజిగూడ మాజీ కార్పొరేటర్ ముద్రబోయిన శ్రీనివాసరావు మాధవ నగర్ కాలనీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్ మద్ది చైతన్య రెడ్డి గజ్జి భాస్కర్ పల్లెల శ్రీనివాస్ రెడ్డి మల్లికార్జున్ ముదిరాజ్ మధుయాష్కి ఘనంగా శాలువతో సత్కరించినారు ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి మధుయాష్కి గౌడ్ గారికి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యార్థులకు గుణాత్మకమైన విద్య అందిస్తాం

**- జైన్ హెరిటేజ్ సీఈఓ చంద్రశేఖర్**
**- ఆలిన్ హైదరాబాద్ విద్యా సంస్థతో జైన్ హెరిటేజ్ భాగస్వామ్య ఒప్పందం**

**శామీర్ పేట్, డిసెంబర్ 15,(ప్రజాజ్యోతి)** విద్యార్థులకు గుణత్మాకమైన విద్య అందించడమే జైన్ హెరిటేజ్ –ఏ క్యాంబ్రిడ్జ్ స్కూల్ లక్ష్యమని సీఈఓ చంద్రశేఖర్ అన్నారు. సోమవారం అలియాబాద్ మున్సిపాలిటీ మజీద్పూర్ లో గల జైన్ హెరిటేజ్ పాఠశాలలోఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ఈ సమావేశం లో జైన్ హెరిటేజ్ విద్యా సంస్థ మరియు అలీన్ హైదరాబాద్ విద్యా సంస్థ తో భాగస్వామ్య ఒప్పందాన్ని చేసుకొని వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా జైన్ హెరిటేజ్ సీఈఓ చంద్రశేఖర్ మాట్లాడుతూగ్రామీణ ప్రాంత విద్యార్థులకు సెంట్రల్ సిలబస్ విద్యతో పాటు పోటీ పరీక్షలకు విద్యార్థులు సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా గుణాత్మకమైన విద్యను అందించేందుకు ఆలిన్ హైదరాబాద్ విద్యా సంస్థ తో భాగస్వామ్యం చేసుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా విచ్చేసిన ఆలిన్ హైదరాబాద్ డైరెక్టర్ సౌరబ్ తివారి మాట్లాడుతూ...వచ్చే విద్యా సంవత్సరానికి గాను వందమంది విద్యార్థులతో పైలెట్ ప్రాజెక్టుగా ప్రారంభిస్తున్నామని అన్నారు. విద్యార్థులకు




హాస్టల్ వసతితోపాటు నాణ్యమైన బోధన సిబ్బందితో విద్యను అందిస్తామని ఆయన తెలిపారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యా అందించే విదంగా జైన్ హెరిటేజ్ నిలువడం తో ఈ భాగస్వామ్యం గా ఈ ఒప్పందం చేసుకున్నట్లు తెలిపారు. విద్యార్థికి సరైన మార్గదర్శనం, ఆత్మవిశ్వాసభరింతమైన భవిష్యత్తు ను అందించాలనే సంకల్పంమే ఈ విద్యా సంస్థల ముఖ్య ఉద్దేశం అనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో జైన్ హెరిటేజ్–ఏ క్యాంబ్రిడ్జ్ పాఠశాల ప్రిన్సిపల్ సుమమ్ నయర్, మరియు ఉపాధ్యాయులు,విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# జిల్లాలో మూడవ దశ ఎన్నికలకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా**

**పరిగి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):** జిల్లాలోని పరిగి, కుల్కచర్ల, దోమ, చెన్గోముల్ అలాగే చౌడాపూర్ మండలాల పరిధిలో డిసెంబర్ 17, 2025న జరగనున్న మూడవ దశ పంచాయతీ సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని, ఎన్నికలు శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు కట్టుదిట్టమైన బందోబస్త్ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎస్పీ స్నేహ మెహ్రా తెలిపారు. జిల్లాలో మొత్తం 145 పోలింగ్ లొకేషన్లలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు, ఈ బందోబస్త్ విధుల కోసం సుమారు 800 మంది పోలీస్ సిబ్బందిని వినియోగిస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, సోమవారం సాయంత్రం 5:00 గంటల నుండి 'సైలెంట్ పీరియడ్' ప్రారంభమైందని, పోలింగ్ పూర్తయ్యే వరకు ఎలాంటి ఎన్నికల సభలు, సమావేశాలు, ఇంటింటా ప్రచారం, లౌడ్‌స్పీకర్ల వినియోగం, ర్యాలీలు అలాగే బైక్ ర్యాలీల నిర్వహణ పూర్తిగా నిషేధించబడిందని తెలిపారు. ఎన్నికల సమయంలో అలజడులు సృష్టించేందుకు ప్రయత్నించినా, లేదా సామాజిక మాధ్యమాలలో తప్పుడు, విద్వేషపూరిత ప్రచారాలు చేసినా, అటువంటి వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు.



ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా జరిగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు పూర్తి సహకారం అందించాలని ఎస్పీ కోరారు.

# ఘనంగా మధుయాష్కిగౌడ్ జన్మదిన వేడుకలు..



**– ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. హయత్ నగర్ టీ – నగర్ కాలనీలోని క్యాంప్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన జన్మదిన వేడుకలలో.. ఎల్బీనగర్ నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు, వివిధ కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో తరలివచ్చి మధుయాష్కి గౌడ్ శుభాకాంక్షలు తెలిపారు. పూల బొకేలు అందజేసి శాలువాలతో సత్కరించారు. నాగోల్ బండ్లగూడ లోని వాత్సల్యం అనాధాశ్రమ చిన్నారుల మధ్య కేక్ కోసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. కాగా తన జన్మదినాన్ని పురస్కరించుకొని మధుయాష్కీ ఎల్బీనగర్ లోని ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకల్లో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్లా నరసింహారెడ్డి , పార్టీ నేత ముద్దగోని రామ్మోహన్ గౌడ్ పీసీసీ ప్రధాన కార్యదర్శులు ఉప్పల శ్రీనివాస్ గుప్తా పృథ్వి చౌదరి , పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , కార్పొరేటర్లు దరిపల్లి రాజశేఖర్ రెడ్డి రాగుల వెంకటేశ్వర్ రెడ్డి , మాజీ కార్పొరేటర్లు వజీర్ ప్రకాష్ గౌడ్ , ముద్దగోని లక్ష్మీ ప్రసన్న , ముద్రబోయిన శ్రీనివాసరావు , ఆయా డివిజన్ల అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి శశిధర్ రెడ్డి వేణుగోపాల్ యాదవ్ కుట్ల నర్సింహా యాదవ్ లింగాల కిషోర్ గౌడ్ , చెన్నగోని రవీందర్ బుడ్డా సత్యనారాయణ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్ , నేలపాటి రామారావు మెగావత్ గణేష్ నాయక్ , పన్యాల జైపాల్ రెడ్డి కర్మాన్ఘాట్ హనుమాన్ దేవాలయ కమిటీ చైర్మన్ సత్యనారాయణ రెడ్డి ఆయా దేవాలయ కమిటీల డైరెక్టర్లు నరేష్ , దిండు ప్రవీణ్ , కంచర్ల కవిత బండిగారి శ్రీనివాస్ దుర్గా రెడ్డి , తోకటి కిరణ్ సాయికుమార్ భవాని శంకర్, పార్వతి, తీగుల యాదగిరి , స్వప్న, బాలకృష్ణ, మహిళా కాంగ్రెస్ ఎల్బీనగర్ అధ్యక్షురాలు స్వర్ణ మాధవి, నాయకులు పర్వతి గణేష్ రెడ్డి భీమిడి రామకృష్ణారెడ్డి రవీందర్ గౌడ్, రజిని రావు, రాజేశ్వరి, అనసూయ తదితరులు పాల్గొన్నారు.



# వైద్యులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఎంతో అవసరం

## -ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి
## -శ్వాస్ ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు అవగాహన శిక్షణ కార్యక్రమం



**చేవెళ్ల డిసెంబర్ 15(ప్రజా జ్యోతి):**వైద్యులకు వృత్తి నైపుణ్య శిక్షణ ఎంతో అవసరమని శాసన మండలి ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చేవెళ్ల లోని డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి జనరల్ హాస్పిటల్ వైద్య కళాశాలలో ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటీ (ఐఎస్ సీసీఎం) ఆధ్వర్యంలో పీజీ విద్యార్థులకు "శ్వాస్" అవగాహన శిక్షణ కార్యక్రమంలో అయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రాణాపాయ స్థితిలో శ్వాస పెంచి ప్రాణాలను కాపాడే అవగాహన, నైపుణ్యం, పరికరాల వినియోగం మీద వైద్యులకు శిక్షణ అవసరమని అన్నారు. ప్రకృతి విపత్తులు, విధ్వంసం, రోడ్డు ప్రమాదాలు లాంటి పరిస్థితుల్లో బాధితుల ప్రాణాలను కాపాడే సమయంలో శ్వాస పెంచుతూ ఎయిర్ వే నిర్వాహణ, తీసుకోవలసిన జాగ్రత్తల మీద ప్రతి వైద్యుడికి అవగాహన ఉండాలన్నారు. ముఖ్యంగా వెంటిలేషన్ ఏర్పాటు ప్రక్రియ మీద సమయస్ఫూర్తిని ప్రదర్శించి పరికరాలను సరైన విధంగా ఉపయోగించే నైపుణ్యం ప్రతి వైద్యులు నిరంతరం శిక్షకులుగా అవగాహన పెంచుకోవాలన్నారు. అనస్తీషియా, ఈఎన్టీ, చెస్ట్ ఫిజీషియన్, బ్యాగ్ మాస్క్ వెంటిలేషన్, పిల్లల వైద్యులు, ఇండో టేకియల్ ఇన్నిట్యూబేషన్, ట్రీకి యాస్టమ్ ఇలా అన్ని రకాల పరికరాలను వాడే అంశాలు తెలిసి ఉండాలి అన్నారు. ప్రాణాలను కాపాడటం డాక్టర్ ప్రథమ కర్తవ్యంగా ఉండాలని ఇది మానవాళికి ఎంతో మేలు చేస్తుందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం మెడికల్ కౌన్సిల్ ఆధ్వర్యంలో దీనికి అత్యంత ప్రాధాన్యత నిస్తుందని అన్నారు. ఇండియన్ నేషనల్ క్రిటికల్ కేర్ సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాస్,డాక్టర్ గణేశ్ శ్యామ్ మాట్లాడుతూ.. శ్వాస కార్యక్రమం ద్వారా వైద్యులకు ప్రాణాలను కాపాడే అత్యవసర పరిస్థితులకు అవసరమైన బోధన, శిక్షణ సిమిలేషన్ బేస్డ్ ఆధారిత అనుకరణ విషయాలు తెలిసి వస్తాయని వివరించారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్లు చందన రెడ్డి(స్టార్ ఆస్పత్రి), శివకుమార్ రెడ్డి(ఏఐజీ ఆస్పత్రి), బాల సుబ్రమణ్యం, డాక్టర్ శ్వేత, కళాశాల ప్రిన్సిపల్ జోయా రాణి, సూపరింటెండెంట్ రామకృష్ణారెడ్డి , సీతారాం రెడ్డి, మాణిక్య రెడ్డి, అనీల్, వివిధ కళాశాలల వైద్యులు పాల్గొన్నారు.




# భారత్‌లోకి గ్లోబల్ బ్యూటీ బ్రాండ్ లష్ ప్రవేశం

## -లష్.ఇన్ ద్వారా అందుబాటులోకి 100కు పైగా హ్యాండ్ మేడ్ కాస్మెటిక్స్

**హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ప్రపంచ ప్రఖ్యాత కాస్మెటిక్స్ బ్రాండ్ లష్ భారత మార్కెట్‌లోకి అధికారికంగా అడుగు పెట్టింది. లష్ తన ఆన్‌లైన్ ప్లాట్‌ఫాం లష్.ఇన్ ద్వారా భారత వినియోగదారులకు తాజా, చేతితో తయారైన, క్రూరత్వం లేని బ్యూటీ ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకొచ్చిందని ఆ సంస్థ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన బిల్బ్రేరీ బ్రాండ్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో కుదిరిన లైసెన్సీ ఒప్పందం ద్వారా లష్ భారత్‌లో కార్యకలాపాలు ప్రారంభించిందని తెలిపారు. తొలి దశలో డైరెక్ట్–టు–కన్స్యూమర్ మోడల్‌పై దృష్టి సారించగా, త్వరలో కీలక నగరాల్లో ఫిజికల్ స్టోర్లను ప్రారంభించనున్నట్లు తెలిపారు. స్కిన్, హెయిర్ కేర్, బాత్, బాడీ, ఫ్రాగ్రెన్స్ విభాగాల్లో 100 కు పైగా వినూత్న ఉత్పత్తులు ఇప్పుడు భారత మార్కెట్‌లో లభ్యం అవుతున్నాయని అన్నారు. రోజ్ జామ్, హనీ ఐ వాష్డ్ ది కిడ్స్, డర్టీ స్ప్రింగ్‌వాష్ వంటి ప్రపంచ ప్రసిద్ధ ఉత్పత్తులు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయని తెలిపారు. 1995లో యూకేలో స్థాపించబడిన లష్ ప్రస్తుతం 50కి పైగా దేశాల్లో, 850కు పైగా స్టోర్లతో తన గ్లోబల్ ఉనికిని కొనసాగిస్తోందని పేర్కొన్నారు.




# బీఆర్ఎస్ బలపరచిన అభ్యర్థులకు మద్దతుగా...
# మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి విస్తృత ప్రచారం

**పరిగి, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి):**పరిగి నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా పరిగి మాజీ శాసనసభ్యులు కొప్పుల మహేష్ రెడ్డి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. కన్మన్ కాల్వ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దొడ్డికాడి శ్రీలక్ష్మికి మద్దతుగా ప్రచారంలో పాల్గొని, ప్రజల ఆశీస్సులతో ఆమె విజయం ఖాయమని అన్నారు. అలాగే భజ్జనాయక్ తండాలో బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి విశ్లావత్ శోభ రమేష్ కి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. పుట్టపహాడ్ గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి అంజిలయ్య గెలుపు ఖాయమని అన్నారు. కొప్పుల మహేష్ రెడ్డి, భారీ మెజారిటీతో అంజిలయ్య ని గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి బీఆర్ఎస్ పాలనలో చేపట్టిన కార్యక్రమాలను గుర్తు చేశారు. అదేవిధంగా బండవెల్కిచెర్ల గ్రామంలో బీఆర్ఎస్ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేస్తూ, బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా బలపరిచిన మందువాద జ్యోతిలక్ష్మికి మద్దతుగా ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని బీఆర్ఎస్ అభ్యర్థులకు తమ మద్దతు ప్రకటించారు.



# క్రియేటర్లను ఏకతాటిపైకి తెచ్చిన 'హైదరాబాద్ ఇన్‌స్టా మీట్'



**హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** నగరంలో క్రియేటర్ కమ్యూనిటీకి ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన హైదరాబాద్ ఇన్‌స్టా మీట్ 8.0 విజయవంతంగా నిర్వహించినట్లు నిర్వాహకులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ హైదరాబాద్ ఫుడ్ డైరీస్ ద్వారా విస్తృత గుర్తింపు పొందిన ప్రముఖ ఫుడ్ ఇన్‌ఫ్లూయెన్సర్ మొహమ్మద్ జుబైర్ అలీ స్థాపించిన ఈ వేదిక, గత ఏడేళ్లుగా డిజిటల్ క్రియేటర్లకు బలమైన అనుసంధాన కేంద్రంగా మారిందని అన్నారు. ఈ ఏడాది ఎడిషన్‌ను నానక్‌రామ్‌గూడలోని బాబిలోన్ బ్రూవరీ, క్లబ్ వేదికగా నిర్వహించగా, 200 మందికి పైగా బ్లాగర్లు, ఇన్‌ఫ్లూయెన్సర్లు హాజరయ్యారని తెలిపారు. స్థానిక క్రియేటర్ కమ్యూనిటీని మరింత బలోపేతం చేయాలనే లక్ష్యంతో, హైదరాబాద్ ఇన్‌స్టా మీట్ భవిష్యత్తులోనూ ఇదే ఉత్సాహంతో ముందుకు సాగనుందని తెలిపారు.

# ఈనెల 17న హైదరాబాద్‌లో సీఐఐ పసుపు సమ్మిట్-2025

Confederation of Indian Industry

**హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** భారతీయ పరిశ్రమల సమాఖ్య(సీఐఐ) తెలంగాణ, జాతీయ పసుపు బోర్డుతో కలిసి సీఐఐ–తెలంగాణ పసుపు విలువ శ్రేణి సమ్మిట్–2025ను 'వికసిత్ భారత్–2047 కోసం పసుపులో వినూత్నత, అవకాశాలు' అనే అంశంతో ఈనెల 17 ఉదయం 10 నుంచి సోమాజిగూడ హోటల్ ది పార్క్ లో నిర్వహించనున్నట్లు సీఐఐ తెలంగాణ ప్రతినిధులు సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ అతిథులుగా రాష్ట్ర శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, పల్లె గంగారెడ్డి తదితరులు పాల్గొంటారని తెలిపారు. ఈ సమ్మిట్‌లో విధాన రూపకర్తలు, పరిశ్రమ నాయకులు, పరిశోధనా సంస్థలు, రైతు సంఘాలు, ప్రాసెసర్లు, ఎగుమతిదారులు, స్టార్టప్‌లు, అగ్రి–టెక్నాలజీ కంపెనీలు సహా పసుపు ఎకోసిస్టమ్‌కు చెందిన ముఖ్య భాగస్వాములు ఒకే వేదికపైకి రానున్నాట్లు చెప్పారు. ఈ సదస్సులో భారతదేశ పసుపు విలువ శ్రేణిని బలోపేతం చేయడం, అంతర్జాతీయ పోటీతత్వాన్ని పెంపొందించడం కోసం అవకాశాలు, సవాళ్లు, భవిష్యత్ కార్యాచరణ మార్గపటం(రోడ్‌మ్యాప్)పై చర్చలు జరగనున్నాయని తెలిపారు.

# 'గిఫ్ట్ ఆఫ్ హెల్త్-సర్జికల్ మిషన్-25' ప్రారంభించిన శ్రావణి హాస్పిటల్స్

## -ఈ కార్యక్రమం ద్వారా 150 మంది నిరుపేద రోగులకు ఉచిత శస్త్ర చికిత్సలు



**హైదరాబాద్, డిసెంబర్ 15 (ప్రజా జ్యోతి) :** ఆర్థిక ఇబ్బందుల కారణంగా చికిత్స చేయించుకోలేని రోగులకు సైతం నాణ్యమైన శస్త్ర చికిత్స సేవలను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నగరంలోని శ్రావణి హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఆరోగ్య సంరక్షణ కార్యక్రమం 'గిఫ్ట్ ఆఫ్ హెల్త్–సర్జికల్ మిషన్–25'ను విజయవంతంగా ప్రారంభించినట్లు శ్రావణి హాస్పిటల్స్ ఫౌండర్, సీఈఓ శ్రావణి చెట్టుపల్లి సోమవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆమె మాట్లాడుతూ ఈ సామాజిక ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా మొత్తం 150 శస్త్ర చికిత్సలు పూర్తిగా ఉచితంగా నిర్వహిస్తామని తెలిపారు. ఈ 'సర్జికల్ మిషన్' రాబోయే వారాల్లో కూడా కొనసాగనుందని తెలిపారు. రోగులకు సరైన సమయంలో, సముచితమైన శస్త్ర చికిత్స అందించేలా, వారిని జాగ్రత్తగా పరిశీలించి ఎంపిక చేయనున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ న్యూరో, స్పైన్ సర్జన్ డాక్టర్ బి.ఎస్.వి.రాజు ఆసుపత్రి సేవలను అభినందించినట్లు చెప్పారు.